# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 167 గుంటూరు, గురువారం 26- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




## అనిల్ అంబానీకి ఈడీ షాక్..

### రూ.3,717 కోట్ల విలువైన ముంబై నివాసం జప్తు

**ముంబై: ఫిబ్రవరి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ముంబైలోని ఆయన విలాసవంతమైన నివాసం 'అబోడ్' ను తాత్కాలికంగా జప్తు చేసింది. ఈ ఆస్తి విలువ రూ.3,716.83 కోట్లు ఉ ంటుందని అధికారులు అంచనా వేశారు. పాలిహిల్ ప్రాంతంలో ఉన్న ఈ భవనం 66 మీటర్ల ఎత్తు, 17 అంతస్తులతో లగ్జరీ టవర్‌గా పేరుంది. అంబానీ గ్రూప్ సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ కోట్లాది రూపాయల మేర బ్యాంకు రుణాల మోసానికి పాల్పడిన కేసులో ఈ జప్తు జరిగింది. దీంతో ఈ కేసులో ఇంతవరకూ జప్తు చేసిన అనిల్ అంబానీ ఆస్తుల విలువ రూ.15,700 కోట్లకు చేరింది.

ఆర్‌సీఓఎం మోసపూరిత బ్యాంకింగ్ డీలింగ్స్‌తో ఈ తాజా ప్రాపర్టీకి సంబంధం ఉందని ఏజెన్సీ వర్గాలు తెలిపాయి. పీఎంఎల్‌ఏ కింద 2025 ఆగస్టులో అంబానీ స్టేట్‌మెంట్‌ను ఈడీ రికార్డు చేసింది. త్వరలోనే మరోసారి ఆయనను ఈడీ ప్రశ్నించనుంది. అనిల్ అంబానీ ఆర్‌సీఓఎంపై తొలుత సీబీఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంతో దీనిపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. గత జూలైలో 35కు పైగా ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. గ్రూప్‌లోని 50 కంపెనీలకు చెందిన 25 మందికి పైగా వ్యక్తులను ప్రశ్నించింది.

# చెప్పినట్టే చేశా..

# మీకిచ్చిన మాట నిలబెట్టుకున్నా

**మార్కాపురం జిల్లా, ఫిబ్రవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. ఇవాళ(బుధవారం) మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు.

**పోలవరం ప్రాజెక్టుతో ఏపీకి పూర్వ వైభవం..**

మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నానని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు.

**వెలిగొండతో రైతుల జీవితాలు బాగుపడతాయి..**

వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ



ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. 2014 నుంచి 2019 మధ్య పనులు పరుగులు పెట్టించానని తెలిపారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## హైకోర్టులో ఐపీఎస్ సునీల్ నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్

**అమరావతి, ఫిబ్రవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ హైకోర్టులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ ఇవాళ(బుధవారం) ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్ కేసులో గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో సునీల్ నాయక్‌పై

2 లో

## పునర్వికకి మంత్రి లోకేశ్ అండ..



**అమరావతి, ఫిబ్రవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** టైప్-1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్వికకి ఆంధ్రప్రదేశ్ విద్య. ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రూ.6 కోట్ల సమష్టి సాయం ప్రకటించారు. గత కొన్ని రోజులుగా చిన్నారి పునర్విక ఆరోగ్యం కోసం సోషల్ మీడియాలో లక్షలాది మంది ఒక మానవతా సైన్యంగా ఏర్పడి నిధులు సమకూరుస్తున్నారు. పోస్టుల ద్వారా పునర్విక కుటుంబానికి నైతిక మద్దతు తెలుపుతున్నారు. టైప్-1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న పునర్విక ఎంతో ధైర్యంగా ఈ వ్యాధితో పోరాడుతోంది. చిన్నారిని రక్షించుకునేందుకు ఉన్న ఏకైక మార్గం రూ.16 కోట్ల ఇంజక్షన్. చిన్నారి పట్ల స్పందించిన ప్రతి హృదయం రూ.10 కోట్ల విరాళాలు సేకరించింది. ఇంకా కావాల్సిన రూ.6 కోట్లు మంత్రి నారా లోకేశ్ సమకూరుస్తామని ప్రకటించారు. పునర్విక పాప ఆరోగ్యం కోసం విరాళాలు ఇచ్చినవారు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసినవారు, ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పునర్విక తల్లిదండ్రులకు తనవంతు సహాయం రూ.6 కోట్లు అందజేసి, చిన్నారి పరిపూర్ణ ఆరోగ్యవంతురాలు అయ్యేందుకు జరిగే చికిత్సకు సహకరించే చర్యలు తీసుకోవాలని తన సిబ్బందికి మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.



## డొనాల్డ్ ట్రంప్ ఏం చెప్పారంటే..

**ఫిబ్రవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** గతేడాది భారత్-పాక్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ రెండు దేశాల మధ్య జరగాల్సిన అణు యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి చెప్పుకున్నారు. అయితే ఆ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు కాస్త గందరగోళానికి తెరతీశాయి. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రాణాలు కోల్పోయి ఉండేవారిని అర్థం వచ్చేలా మాట్లాడారు. అయితే ట్రంప్ చెప్పాలనుకున్నది అది కాదు అధికారంలోకి వచ్చిన పది నెలల్లో తాను ఎనిమిది యుద్ధాలను ఆపానని అమెరికా కాంగ్రెస్ 'స్టేట్ ఆఫ్ యూనియన్' ప్రసంగంలో ట్రంప్ చెప్పారు. ఆ సందర్భంగా భారత్-పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. 'పాకిస్థాన్ ప్రధాని చెప్పారు.. నేను లేకపోతే 35 మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోయేవారని' అని చెప్పాలనుకున్నారు. అయితే ఆయన మాటల మధ్య విరామం లేకపోవడంతో 'నేను లేకపోతే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పోయేవారని 35 మిలియన్ల మంది చెప్పారు' అనే అర్థం ధ్వనించింది ట్రంప్ మాటల నేపథ్యంలో చాలా గందరగోళం నెలకొంది . కాగా, ట్రంప్ వ్యాఖ్యలపై పాకిస్థాన్‌లో కూడా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధాన్ని ఆపాలని ప్రధాని షరీఫ్ వేడుకోవడంపై సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్ జరుగుతోంది. పాక్ పరువు తీసేలా ట్రంప్ మాట్లాడుతున్నా ఒక్కసారి కూడా ప్రధాని ఎందుకు స్పందించడం లేదని చాలా మంది అడుగుతున్నారు.

## ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్ వెళ్లిన సంగతి తెలిసిందే. పర్యటనలో భాగంగా బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని తానేనని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ..భారత్, ఇజ్రాయెల్.. ప్రాచీన నాగరికత కలిగిన దేశాలు. ఇజ్రాయెల్‌తో 140 కోట్ల భారతీయుల స్నేహం, గౌరవం, భాగస్వామ్యం ఉంది. ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాం. ఉగ్రవాదంతో దశాబ్దాలుగా ఇబ్బంది పడుతు న్నాం. ఉగ్రవాదానికి భారత్ పూర్తి వ్యతిరేకం. శాంతిస్థాపన అనేది అంత సులువైన విషయం



కాదు. ఉనికి కోసం యూదులు అనేక కష్టాలు పడ్డారు'..'ఇజ్రాయెల్‌ను గుర్తించిన 1950లోనే నేను జన్మించా. ఇజ్రాయెల్‌తో భారత్‌కు చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ పౌరులను హమాస్ చంపడం దారుణం. ఇజ్రాయెల్ పౌరుల హత్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించం. పాలస్తీనా సమస్యలపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ వైఖరి వీడాలి. భారత్ ఎప్పుడూ చర్చలు, శాంతినే కోరుకుంటుంది' అని అన్నారు.




## రాష్ట్రంలోని పాల కేంద్రాల్లో తనిఖీలు: మంత్రి సత్యకుమార్

**అమరావతి, ఫిబ్రవరి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్)** రాజమండ్రిలో కల్తీ పాల ఘటనపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పాల కేంద్రాల్లో తనిఖీలు జరుగుతున్నాయని, ఫుడ్ శాంపిల్స్ హైదరాబాద్‌కు పంపిస్తున్నామని, త్వరలో విశాఖలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. శ్రీకాకుళంలో డయేరియా అదుపులోకి వచ్చిందని, నీటి కలుషితం వల్లే అది ప్రబలిందని మంత్రి వివరించారు.

## హైకోర్టులో ఐపీఎస్ సునీల్ నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్

కేసు నమోదైన విషయం తెలిసిందే. రఘురామ అరెస్ట్ సమయంలో ఏపీ సీఐడీ ఎస్పీగా ఆయన ఉన్నారు. రెండు రోజుల క్రితం సునీల్ నాయక్‌ను అరెస్ట్ చేసేందుకు ఎస్పీ దామోదర్ బిహార్ వెళ్లారు. ఈ క్రమంలోనే ట్రాన్సిట్ వారెంట్ ఇచ్చేందుకు నిరాకరించింది బిహార్ కోర్టు. దీంతో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు సునీల్ నాయక్. ముందస్తు బెయిల్ పిటిషన్ రేపు(గురువారం) విచారణకు వచ్చే అవకాశం ఉంది.

## అమృత వర్శిని పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర దళిత అధ్యక్షులు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన కుక్కమూడి యేసోబు,సుందరమ్మ గార్ల కుమార్తె అమృత వర్షిణి పుష్పాలంకరణ వేడుకల్లో రాష్ట్ర దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్,దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి పాల్గొన్ని చిన్నారిని ఆశీర్వదించారు.

## కిడ్నీలవ్యాధితో బాధపడుతున్నదాసు దాతల కోసం ఎదురుచూపు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం నార్నపాడు గ్రామానికి చెందిన గోసు దాసు అనే వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు . రెండు కిడ్నీలు ఫెయిల్ అయిపోయి డయాలసిస్ చేస్తున్నారు . కుటుంబీకులు కూలి పనులు చేసుకుని బ్రతికేవాళ్లు బాధితుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు దయచేసి ఎవరైనా కిడ్నీ దానం చేయవలసిందిగా బాధితుడు ప్రార్థిస్తున్నారు. దాతలు ఎవరైనా ముందుకొస్తే దయచేసి ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము కావలసిన బ్లడ్ గ్రూపు బి పాజిటివ్. 9014161974, 7093648811 దయచేసి దాతలు ఈ నెంబర్లకు తెలియజేయవలసిందిగా బాధితుడి కుటుంబీకులు కోరుతున్నారు.

## కూటమి నేతలపై జడ శ్రవణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు



**ఫిబ్రవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమల శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీయడానికి కూటమి నేతలు కుట్ర పన్నారని జై భీమ్ రావ్ భారత్ పార్టీ నేత జడ శ్రవణ్ కుమార్ ఆరోపించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దేవుడి పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నించారని, తిరుపతి లడ్డు వివాదంలో వారే దోషులని విమర్శించారు. ఎన్డీడీబీ నివేదికను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే ఈ కుట్ర జరిగిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

## సత్తెనపల్లి నియోజకవర్గం జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంటరీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.





ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసరావుపేట పార్లమెంటరీ ఉద్యమి సభ్యత సమన్వయకర్త కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ గారు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఉద్యమి సభ్యత్వ సమావేశాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసినందుకు శ్రీనివాస్ గారిని అభినందిస్తున్నాను అని చెప్పి. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం పలనాడు జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో అత్యధిక ఉద్యమి సభ్యత్వవాలు చేసి, పలనాడు జిల్లాలో జనసేన పార్టీ బలంగా ఉందని చాటిచెబుదామని. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

జిల్లాకార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో అత్యధిక ఉద్యమి సభ్యత్వాలు చేసి, జిల్లాలోనే ప్రథమ స్థానం వచ్చే విధంగా ప్రతి ఒక్కరం బాధ్యతగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రతి మండలము ప్రతి గ్రామం వెళ్లి సభ్యత్వంలో కలిగే ప్రయోజనాలను జనసేన పార్టీ నాయకులకు, జనసైనికులుకు వీర మహిళలుకు, ప్రతి ఒక్కరికి వివరంగా వివరించి అందరూ ఉద్యమి సభ్యత్వం తీసుకున్న విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు.

మా ఆహ్వాన్నని మన్నించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన, పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పిఓసి లకు, జిల్లా కమిటీ సభ్యులకు, మండల అధ్యక్షులుకు, వివిధ హోదాలో ఉన్న నాయకులకు, జనసైనికులుకు, వీరామహిళలు కు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు

సయ్యద్ నాగుర్ వలి తెలిపారు

పల్నాడు జిల్లా

సత్తెనపల్లి నియోజకవర్గం

జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్

## సమర శంఖారావం కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయ నాయకులు కార్యకర్తలు






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ వారు తలపెట్టిన సమర శంఖారావం తెలుగు విజయవాడ కార్యక్రమానికి పెదకూరపాడు మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు కార్యకర్తలు బుధవారం హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు కొన్ని డిమాండ్లు చేశారు పిఆర్సి కమీషన్ ఏర్పాటు చేయాలి .30% మధ్యంతర భృతి ఇవ్వాలి .
పెండింగ్ డి.ఏ లు ప్రకటించాలి.
సిపిఎస్ రద్దు చేయాలి పెండింగ్ బకాయిలను చెల్లించాలి . తదితర డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు ఎ పి పెదకూరపాడు మండల అధ్యక్షులు పివిడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి షేక్ న్యామతుల్లా, ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి,ఆర్థిక కార్యదర్శి ఎన్ సురేష్ ,జిల్లా కార్యదర్శులు పెద కోటేశ్వరరావు ,కె చంద్రయ్య, మహిళా కార్యదర్శులు లక్ష్మీ ప్రసన్న, ఝాన్సీ రాణి ,వరలక్ష్మి,మేరీ మొదలైన వారు సమర శంఖారావం లో పాల్గొనడం జరిగింది.

## క్రైంకౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన పల్నాడు జిల్లా డిఎస్ఓ







క్రైంకౌంటర్ తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించారు పల్నాడు జిల్లా సివిల్ సప్లైస్ అధికారి ఎంవీ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలకు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని తెలియజేశారు. పాత్రికేయ వృత్తి గౌరవ ప్రధానమైనదని పాత్రికేయులు నిజాలను నిర్భయంగా రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా క్రైమ్ కౌంటర్ ఇన్చార్జ్ కోటేశ్వరరావు సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎస్సై జనార్దన్ పై కథనాలకు స్పందించిన ప్రజలు

**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** రామన్నపేట పంచాయతీ పరిధిలో బాపయ్య నగర్ లో రెండు కుటుంబాల మధ్య నెలకొన్న వివాదం లో ఎస్సై జనార్ధన్ దురుసుగా ప్రవర్తించాడు అనే కథనాలు సోషల్ మీడియా లో వచ్చిన నేపథ్యంలో కాలనీలోని పలువురు ప్రజలు స్పందించారు. రెండు కుటుంబాల మధ్య స్థలం విషయంలో గొడవ జరుగుతున్న నేపద్యంలో అవతల కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై జనార్ధన్ సిబ్బందితో వెళ్లినట్లు పలువురు స్థానికులు తెలియజేశారు. ఎస్సై జనార్ధన్ దురుసుగా ప్రవర్తించాడు అనే ఆరోపణలు లో నిజం లేదని వారు చెప్పారు. వీర నాగేశ్వరరావు అనే వ్యక్తికి ఎస్సై జనార్ధన్ పలుమార్లు చట్టానికి లోబడి రెవెన్యూ అధికారుల నిబంధనల మేరకు పరిష్కరించుకోవాలని సూచించిన అతను వినలేదని వారు తెలియజేశారు. అతను ఎదురు తిరిగిన పరిస్థితుల్లోనే ఎస్సై సీరియస్ అవ్వవలసిన పరిస్థితి ఏర్పడిందని లా అండ్ ఆర్డర్ ను సక్రమంగా నిర్వహించే పరిస్థితుల్లో ఎస్సై జనార్ధన్ తన బాధ్యత నిర్వహించాడని పలువురు ప్రజలు తెలియజేశారు. ఆయన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే అసాంఘిక కార్యకలాపాలు,




దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తగ్గాయని వారు తెలిపారు. ఎస్సై జనార్ధన్ ఎప్పుడు ఫ్రెండ్లీ పోలీస్ లా మా అందరితో ఉండేవాడని చెప్పారు. ఎస్సై జనార్ధన్ వచ్చాకే లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లో ఉందని స్పష్టం చేశారు.

## తొలి పరిచయంలోనే అద్భుతంగా రాణించిన దిలీప్ కుమార్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్యసాయి జిల్లా :** వర్ణమాన యువ కళాకారుడు వి.ఎస్.దిలీప్ కుమార్ సత్య సాయి జిల్లా, ముదిగుబ్బ మండలం బండ్లపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన చింతామణి నాటకంలో భవానీగా తొలి పరిచయంలోనే అద్భుతంగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందాడు.స్పష్టమైన పద ఉచ్ఛరణ,సన్నివేశానికి, రొమాంటిక్ సీన్ కు తగిన అభినయం, ఆహార్యం,ఆంగీకం, మృదువైన గాత్రం,సంగీత పరమైన గానం, సన్నివేశానికి తగిన నటనతో ప్రేక్షకుల హృదయాలను అలరించి, రంజింప చేసాడు. తన అభినయం, అంగీకం, ఆహార్యంతో ప్రేక్షకుల హృదయాలను గెలిచాడు. కళాశాల విద్యను పూర్తి చేసిన దిలీప్ చిన్న చిన్న లోపాలను సవరించుకొని నిరంతర సాధన చేస్తే భవిష్యత్ లో మంచి నటుడు అవుతారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. రంగస్థలం మీద మక్కువతో నాటక రంగంలో ప్రవేశించిన దిలీప్ కుమార్ హరిశ్చంద్రుడు, అర్జునుడు పాత్రలలో కూడా విశేషంగా రాణిస్తున్నాడు.దిలీప్ అనంతపురంకు చెందిన ప్రముఖ హార్మోనిస్ట్ కీశ్రీశ్రీశే వి.ఎస్.రవికుమార్ గారి కుమారుడు.దిలీప్ కమార్ సోదరుడు పవన్ కుమార్ కూడా హార్మోనిస్ట్ కావడం విశేషం.ప్రముఖ రంగస్థల నటుడు వి.ఎస్.మాదవ్ వీరికి బాబాయి కావడం మరో విశేషం.మొత్తం మీద వి.ఎస్. కుటుంబం నుండి వచ్చిన దిలీప్ కుమార్ భవిష్యత్తులో అద్భుతంగా రాణించాలని ఆశిద్దాం.

## అసెంబ్లీలో విద్యార్థులను కలిసిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట ప్రభుత్వ పాఠశాల 8 వ తరగతి విద్యార్థులు అసెంబ్లీ సందర్శనకు విచ్చేసిన సందర్భంగా అసెంబ్లీ ఆవరణంలో వారితో మమేకమై కొంత సమయం గడిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .కార్యక్రమంలో మాజీమంత్రి,చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మరియు మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో విద్యార్థులతో మమేకమైన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూర్ న్యూస్ :** పల్నాడు జిల్లా క్రోసూరు మోడల్ స్కూల్ విద్యార్థులు అసెంబ్లీ సందర్శనకు విచ్చేసిన సందర్భంగా అసెంబ్లీ ఆవరణంలో వారితో మమేకమై కొంత సమయం గడిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్ బాబు మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## క్రీడోత్సవాలలో పాల్గొన్న శాసనసభ్యులు నక్క ఆనంద బాబు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరావు వేమురు నియోజకవర్గం :** ఎమ్మెల్యే ఎమ్మెల్సీ క్రీడోత్సవాలు 2026లో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యుల ఆటవిడుపు కార్యక్రమం భాగంగా నిర్వహించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ క్రీడోత్సవాలు 2026 వేడుకలు విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం మరియు దండమూడి ఇండోర్ స్టేడియంలో ఉత్సాహంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు. క్రీడలు ప్రజాప్రతినిధుల్లో స్నేహభావం, ఐక్యత మరియు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు.

కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది.

## ఏసుపదానికి పార్టీలో గుర్తింపు గల పదవి ప్రకటించాలి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో ఎస్సీ నాయకులు మేళం ఏసుపదం మొదటినుండి కార్యకర్త స్థాయి నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ తనకంటూ ప్రత్యేకతని చాటుకుంటున్నారు గత సార్వత్రిక ఎన్నికల్లో గ్రామంలోని ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ప్రలోభాలకు ఒత్తిడిలకు గురిచేసిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపునకు తన శ్రేయ శక్తులకు కృషి చేశారు అలాంటి మేళం ఏసుపదం నీ గుర్తించి మంచి పదవి ప్రకటించాలని తాడికొండ నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు నాయకులు ప్రజలు కూడా బహిరంగంగా అంటున్నారు

## నేడు చిలకలూరిపేటలో జనసేన సభ్యత్వ నమోదు సందడి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు చిలకలూరిపేట నియోజకవర్గం :**

ప్రధాత మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో 'సేనా సిద్ధం'

జనసైనికుల కుటుంబ ఆర్థిక భద్రతకు, సేవల గుర్తింపుకు భరోసాగా...

'జనసేన ఉద్యమి !'

చిలకలూరిపేట:జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా, కార్యకర్తల సంక్షేమం మరియు గుర్తింపు కోసం నియోజకవర్గ యువ నాయకులు ప్రదాత మండలనేని చరణ్ తేజ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 26 నుండి నియోజకవర్గవ్యాప్తంగా "జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు" కార్యక్రమాన్ని భారీ ఎత్తున ప్రారంభించనున్నారు.

మూడు విభాగాల్లో సభ్యత్వాలు

ఉద్యమి, సాధక్, ప్రధాత

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో, సభ్యులను వారి సేవల ఆధారంగా మూడు కీలక విభాగాలుగా విభజించి గుర్తింపు ఇవ్వనున్నారు.పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పనిచేసేవారు ఈ విభాగం కింద సభ్యత్వం తీసుకోవచ్చు.పార్టీ పోరాటాలకు బలాన్ని చేకూర్చుతూ, కొత్తవారిని ప్రభావితం చేస్తూ, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీలోకి ఆహ్వానిస్తూ సభ్యత్వాలు చేయించే క్రియాశీలక వ్యక్తులు.పార్టీకి పరోక్షంగా ఆర్థిక, సాంకేతిక లేదా మేధోపరమైన సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి వెన్నుముకగా నిలిచేవారు.

కుటుంబాలకు ఆర్థిక భద్రత – సేవలకు తగిన గుర్తింపు

ఈ సభ్యత్వ నమోదు కేవలం గుర్తింపు కార్డులకు మాత్రమే పరిమితం కాకుండా, కష్టపడి పనిచేసే జనసైనికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రధాన ఉద్దేశమని చరణ్ తేజ పేర్కొన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

యువతకు పిలుపు రేపు అనగా ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం

నియోజకవర్గంలోని యువత, మార్పును ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జనసేనాని పవణ్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని మండలనేని చరణ్ తేజ కోరారు. "సేనా సిద్ధం" అంటూ ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాజకీయ పార్టీలతో ఓటర్ల జాబితాపై సమీక్ష



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... గుంటూరు జిల్లా....** గుంటూరు ఫిబ్రవరి 24: జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా గారు, గుంటూరులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రగతిని సమీక్షించారు. సమీక్ష లో ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్ సూచనలు:

ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయాలి

డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ 100% పూర్తి చేయాలి

బూత్ లెవల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి

క్లెయిమ్స్ త్వరితగతిన పరిష్కరించాలి.

# మణికేశ్వరం పీఏసీఎస్‌లో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం





**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మణికేశ్వరం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) కేంద్రంలో శనగ కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఛైర్మన్ బ్రహ్మానందం మాట్లాడుతూ ప్రభుత్వం శనగలకు క్వింటాకు రూ. 5,875 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు దళారులకు అమ్మకుండా నాణ్యమైన పంటను నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో త్రీమెన్ కమిటీ సభ్యుడు షేక్ బడావలి, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తాడేపల్లి: అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు పచ్చి అబద్ధాలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్....** బుధవారం అసెంబ్లీ సాక్షిగా టీడీపీ అధినేత చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడారని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపించారు. పవన్ కళ్యాణ్ను చూసి ఊసరవెల్లి కూడా ఉరేసుకుంటుందని, లోకేష్ పులకేసిని తలపించారని విమర్శించారు. ఈ ముగ్గురూ సొంత డబ్బా కొట్టుకోవడానికే అసెంబ్లీని వేదికగా చేసుకున్నారని దుయ్యబట్టారు. కల్తీ కారణంతోవెనక్కి పంపిన నాలుగు ట్యాంకర్లను తిరిగి ఎందుకు తీసుకున్నారని, వైష్ణవి డెయిరీ సంగం డెయిరీ లోగోతో మజ్జిగ అమ్ముతుందని, వారి మధ్య ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు.....





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం నందు మారెళ్ల వారి వివాహ వేడుకకు హాజరయ్యి నూతన వధూవరులు సురేష్ మరియు నిఖిత లను ఆశీర్వదించిన శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న శాసన సభ్యులు కన్నా గారు ..





**సత్తెనపల్లి నియోజకవర్గం** పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి గారి ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు. మరియు జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ జానీ సైదా గారు గారు..

సోదర భావంతో సమాజంలో ప్రతి ఒక్కరిని కలుపుకు పోవడమే ఇస్లాం అని మాజీ మంత్రి వర్యులుశాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు అన్నారు...సత్తెనపల్లి టౌన్ లో ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు...తనకు ఉన్న దానిలో కొంత మొత్తం పేదలకు దానం చేస్తూ అల్లా అనుగ్రహం కోసం చేసే దీక్షలు అందరికి ఆదర్శమని అన్నారు కన్నాగారు ...మానవత్వాన్ని చాటుతూ పేద, గొప్ప తారతమ్యం చూడకుండా ప్రతి ఒక్కరిని సమాన దృష్టితో చూడలన్న మహమ్మద్ ప్రవక్త మార్గాన్ని అనుసరిస్తున్న మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు ... ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ షైక్ జాన్ సైదా గారు పాల్గొన్నారు... వేల సంఖ్యలో ముస్లీం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు....

అనంతరం ఇఫ్తార్ విందుని స్వయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరికి వడ్డించిన మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు మరియు జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ జానీ సైదా గారు

ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల వార్డు మైనారిటీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీకాకుళంలోని దమ్మలవీధిలో సర్వే చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

## వేగంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం
## సీఎం చంద్రబాబు ఆదేశాలతో కదలిక
## నగరపాలక సంస్థ కమిషనర్ సస్పెన్షన్
## క్షేత్రస్థాయికి వెళ్లిన జిల్లా అధికారులు
## రంగంలోకి 50 పైగా వైద్య బృందాలు
## సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే
## 'ప్రైవేటు'లోనూ బాధితులకు ఉచిత చికిత్స
## నేటి సాయంత్రానికి నీటి నమూనా రిపోర్టు



**క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీకాకుళం/కలెక్టరేట్, ఫిబ్రవరి 25 శ్రీకాకుళం నగరం లోని కొన్ని ప్రాంతాల్లో ప్రబలిన డయేరియా అదుపులోకి వచ్చింది. ఆది, సోమ, మంగళవారాల్లో 102 మంది ఆసుపత్రి పాలైనా.. బుధవారం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. డయేరియా ప్రబలిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించింది. తక్షణ నివారణ చర్యలకు ఉపక్రమించింది. సీఎం చంద్రబాబు ఇక్కడి పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే గొండు శంకర్‌ను మంగళవారం రాత్రే ఇక్కడికి పంపించారు. మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ కూడా బుధవారం సాయంత్రం శ్రీకాకుళానికి వచ్చారు. డయేరియా ప్రబలడానికి కారణాలను తెలుసుకున్నారు. నివారణ చర్యలపై అధికారులతో మాట్లాడారు.

యుద్ధప్రాతిపదికన నివారణ చర్యలు

డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో అధికారులు తక్షణ నివారణ చర్యలు చేపట్టారు. ప్రభావిత ప్రాంతాలకు కుళాయిల ద్వారా నీటిసరఫరా నిలిపివేశారు. ట్యాంకర్ల ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తున్నారు. ఏఎన్ఎం, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో కూడిన 50 బృందాలను రంగంలోకి దించారు. వీరు ఇంటింటా తిరిగి నీటిని కాచి చల్లార్చి తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, డయేరియా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి రావాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కలెక్టర్, మునిసిపల్ కమిషనర్, డీఎంహెచ్‌వో ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం విశాఖపట్నం, శ్రీకాకుళం ల్యాబ్‌లకు పంపారు.

కలెక్టర్, ఎమ్మెల్యే పర్యటన

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ బుధవారం ఉదయం డయేరియా ప్రభావిత ప్రాంతాలైన దమ్మలవీధి, కాకివీధి, మంగువారి తోట, గోల్కొండరేవు రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి, బాధితులను పరామర్శించి వివరాలను తెలుసుకున్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవరసరం లేదని, అన్ని రక్షణ చర్యలు తీసుకున్నామని వారికి భరోసా కల్పించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి పరిస్థితిపై వైద్యులు, సిబ్బందిని ఆరా తీశారు. ప్రభుత్వం అత్యుత్తమ సేవలందించేందుకు అన్ని చర్యలు తీసుకుందని వారికి ధైర్యం చెప్పారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అవాస్తవాలు నమ్మొద్దు నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రబలిన డయేరియాపై సామాజిక మాధ్యమాలు, ఇతర మార్గాల ద్వారా వస్తున్న అవాస్తవాలను నమ్మవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు. అధికారికంగా ఒక్కరు మాత్రమే మృతి చెందారని తెలిపారు. మిగిలిన వారి మరణాలకు గల కారణాలను విశ్లేషిస్తున్నామని వివరించారు. 'నగరంలో డయేరియా కేసులు నమోదవుతున్నాయన్న సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్, డీఎంహెచ్‌వోతో కలిసి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాం. పరిస్థితిని సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాం. కేసుల వ్యాప్తిని అరికట్టేందుకు 50 పైగా వైద్యబృందాలు నిరంతరం క్షేత్రస్థాయిలో పని చేస్తున్నాయి' అని కలెక్టర్ తెలిపారు.

ఇంటింటి సర్వే సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలతో కూడిన బృందాలు ఇంటింటికీ వెళ్లి సర్వేలు చేస్తున్నాయి. బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. కలుషిత నీటిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నీటి నమూనాల తుది నివేదికలు సాయంత్రానికి అందుబాటులోకి వస్తాయి. అప్పుడు పూర్తి స్పష్టత వస్తుంది. ప్రజలు భయాందోళనలకు గురి కావల్సిన అవసరం లేదు. కాచి, చల్లార్చిన నీటిని మాత్రమే తాగండి. బాధితులందరి పరిస్థితి నిలకడగా ఉంది. పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది' అని కలెక్టర్ తెలిపారు.

తాగునీటి కోసం బారులు

మంగువారి తోటలోని రామ్‌నగర్, దమ్మలవీధి తదితర డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు బుధవారం ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేశారు. ట్యాంకర్ల వద్ద మహిళలు బిందెలతో బారులుదీరారు.

బా?ధితులకు 'ప్రైవేటు'లో ఉచిత వైద్యం

శ్రీకాకుళంలో డయేరియా లక్షణాలతో బాధపడితే.. వారికి నగరంలోని ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు అనుమతి ఉన్న ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందజేస్తామని జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అవని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులు నెట్‌వర్క్ ఆసుపత్రులకు వెళ్లి ఉచితంగా వైద్యం పొందాలని కోరారు. ఎలాంటి సహాయం అవసరమైనా 92810 68255, 92810 68256, 92810 68257, 92810 68139 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# శ్యామలాంబ జాతర రాట ముహూర్తంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఫిబ్రవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):**రాజమండ్రిలో గ్రామదేవత శ్రీశ్రీశ్రీ శ్యామలాంబ అమ్మవారి ఉగాది జాతర మహోత్సవాలకు బుధవారం శాస్త్రోక్తంగా రాట ముహూర్తం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా ఏర్పాట్లు చేస్తామని ఆలయ ఛైర్మన్ కడియాల వీరభద్రరావు తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.